# గ్రామ పంచాయతీ
# లైసెన్సు ఫీజుల విధింపు




కె. లలిత, ఫాకల్టీ మెంబర్, విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల

# గ్రామ పంచాయతీ - లైసెన్సు ఫీజుల విధింపు

- సాధారణ వ్యాపారాలు
- ప్రమాదకరమైన & నేరపూరితమైన వృత్తులు
- యంత్ర పరిశ్రమలు
- సెల్ టవర్లు
- కోళ్ళ ఫారాలు
- ప్రైవేటు మార్కెట్లు, బండ్ల స్టాండ్లు, ఫెర్రీలు, కబేళా వగైరా
- పందులు, కుక్కలు

# లైసెన్సు ఫీజు

- సెక్షన్ – 119, 120, 122, 123, 127 & 128
- జి.ఓ.ఎం.ఎస్.నెం. 16 తేదీ: 10.01.1996
- ప్రమాదకరమైన & నేరపూరితమైన వ్యాపారాలు - అనుమతి
- యంత్ర పరిశ్రమలకు ముందస్తు అనుమతి
- గ్రామ పంచాయతీ లైసెన్సు ఫీజు రేట్లను నిర్ణయించుట
- ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి లైసెన్సు ఫీజు రేట్లను సవరించుట
- లైసెన్సు లేని వ్యాపారం జరగుకుండా చూచుట, ఫీజుల వసూలు – పంచాయతీ కార్యదర్శి ప్రధాన బాధ్యత


# లైసెన్సు ఫీజుల నిర్ధారణ ప్రక్రియ

- గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ వ్యాపారాల గుర్తింపు, మరియు వర్గీకరణ
- నోటిఫికేషన్ తయారీ రుసుముల కేటగిరీలతో సహా
- నోటిఫికేషన్ ప్రచురణ – నోటీసు బోర్డు, మూడు ముఖ్యమైన ప్రదేశములు
- నోటిఫికేషన్ అమలు – 60 రోజుల తర్వాత
- కల్లు, సారా దుకాణాలే కాదు, బాణాసంచా దుకాణాలు కూడా లైసెన్సు లేకుండా నడుపనివ్వరాదు

# లైసెన్సుల జారీ ప్రక్రియ

- సెక్షన్ – 127: లైసెన్సు కోరుతూ దరఖాస్తు అందిన 15 రోజులలోగా దరఖాస్తును పరిష్కరించాలి.
- ప్రతి లైసెన్సు వ్రాతపూర్వకంగా మాత్రమే జారీ చేయాలి
- ప్రతి లైసెన్సు పైన పంచాయతీ కార్యదర్శి సంతకం ఉండాలి.
- జారీ చేసిన ప్రతి లైసెన్సును గ్రామ పంచాయతీ నోటీసు బోర్డునందు ఉంచాలి.
- నియమాలు ఉల్లంఘించిన లైసెన్సులను రద్దు చేయవచ్చు
- లైసెన్సులను పరిశీలించుటకు పంచాయతీ కార్యదర్శి ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే ఆయా ప్రాంతాలలో ప్రవేశించి తనిఖీ చేయవచ్చు.

# గ్రామ పంచాయతీ – లైసెన్సు జారీ చేయు విధానం



# యంత్ర శక్తితో పరిశ్రమల స్థాపన – లైసెన్సుల జారీ


- ఆవిరి శక్తి లేదా ఇతర శక్తితో నడిచే కర్మాగారాలు లేదా పని స్థలాల స్థాపన: సెక్షన్ – 120
- గ్రామ పంచాయతీ ముందస్తు అనుమతి - నిరభ్యంతర ధృవపత్రం
- వ్రాతపూర్వక దరఖాస్తు
- స్థలం చుట్టుప్రక్కల ఉండే నివాస యాజమానుల నుండి నిరభ్యంతర ధృవ పత్రం
- లే-అవుట్ & భవన నిర్మాణ ప్లానులు/ దస్తావేజులు
- యంత్ర శక్తి వివరాలు – 3 సంవత్సరాల కొకసారి లైసెన్సు ఫీజు

# యంత్ర శక్తి స్థాపన - లైసెన్సు ఫీజు రేట్లు


| క్ర.సంఖ్య | యంత్రశక్తి | రుసుము |
|---|---|---|
| 1. | గృహోపయోగమునకు హార్సుపవరుతో నిమిత్తము లేకుండా | 25/- |
| 2. | సినిమా థియేటర్లతో సహా అన్ని స్థలాలలో రెక్టిఫైయర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్థాపములు, కె.వి.ఎ. కెపాసిటీతో నిమిత్తం లేకుండా | 100/- |
| 3. | (1) అశ్వశక్తికి మించని ఇతర స్థాపనలు | 100/- |
| 4. | (1) అశ్వశక్తికి మించి (5) అశ్వశక్తికి మించని స్థాపనలు | 200/- |
| 5. | (5) అశ్వశక్తికి మించి (10) అశ్వశక్తికి మించని స్థాపనలు | 500/- |
| 6. | (10) అశ్వశక్తికి మించి (25) అశ్వశక్తికి మించని స్థాపనలు | 2,000/- |
| 7. | (25) అశ్వశక్తికి మించి (50) అశ్వశక్తికి మించని స్థాపనలు | 3,000/- |
| 8. | (50) అశ్వశక్తికి మించి (100) అశ్వశక్తికి మించని స్థాపనలు | 5,000/- |
| 9. | (100) అశ్వశక్తికి మించిన స్థాపనలు | 7,000/- |

# యంత్ర శక్తితో పరిశ్రమల స్థాపన కావలసిన సాంకేతిక అనుమతులు

- ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి
- టౌన్ ప్లానింగ్ అధికారి



# యంత్ర స్థాపన - గ్రామ పంచాయతీ – నిరభ్యంతర ధృవపత్రం జారీ చేయు విధానం



# చిన్న తరహా పరిశ్రమల స్థాపన - అనుమతులు

- జి.ఓ.ఎం.ఎస్.నెం. 63 తేదీ: 02.05.1996
- 30 అశ్వ శక్తితో లేదా అంతకు తక్కువ అశ్వ శక్తితో గాని నడిచే పరిశ్రమలు, 30 వ్యక్తుల వరకు పనివారు - మినహాయింపు
- నివాస ప్రాంతాలలో స్థాపించరాదు
- జోనల్ నిబంధనలు అమలులో ఉన్న మునిసిపాలిటీలలో జోనల్ నిబంధనలు ఉల్లంఘించ రాదు
- మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్లో బాయిలర్లను ఉపయోగించరాదు.
- కార్మికుల ఆరోగ్యాన్ని, భద్రతను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు
- పై షరతులతో రూ.10ల స్టాంపు పేపరుపై పారిశ్రామికవేత్త ధృవపత్రం

# లైసెన్సు ఫీజు వసూలు విధానం

- ప్రతి సంవత్సరం గత సంవత్సరం తాలూకు డిమాండు ప్రకారం వ్యాపారాలు నిర్వహించబడుతున్నదీ, లేనిదీ పరిశీలించాలి.
- తీసి వేసిన లేదా క్రొత్తగా పెట్టిన వ్యాపారాల తాలూకు జాబితాను తయారు చేసుకోవాలి.
- డిమాండు రిజిష్టరు నిర్వహించి, సర్టిపై చేయాలి, డిమాండు గత సంవత్సరం కంటే తగ్గకుండా చూసుకోవాలి.
- లైసెన్సు ఫీజులను రాబోయే ఆర్థికం సంవత్సరమునకు అడ్వాన్సుగా వసూలు చేసి, ట్రెజరీలో జమ చెయ్యాలి (ఫిబ్రవరి నెలాఖరున)

# కొనసాగింపు...

- అడ్వాన్సుగా లైసెన్సు ఫీజు చెల్లించిన వారికి సక్రమమైన రశీదులను జారీ చేయాలి
- లైసెన్సును మాత్రం ఏప్రిల్ 1వ తేదీన జారీ చేయాలి.
- అడ్వాన్సుగా చెల్లించని లైసెన్సు ఫీజుల విషయంలో లైసెన్సు ఫీజు మొత్తంపై రూపాయికి 0.25 పైసలు చొప్పున అపరాధ రుసుము వసూలు చెయ్యాలి.
- లైసెన్సు పొందకుండా లేదా పునరుద్ధరించుకోకుండా వ్యాపారం చేయువారికి నోటీసులు జారీ చేయవలెను.
- ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత లైసెన్సు ఫీజు వసూలుకు కాలదోషం పడుతుంది.


GIFT ARTICAL & LADIES


Jio


# ఆవిరి/ ఇతర శక్తి వల్ల కలిగే న్యూసెన్సును తొలగించుట

- గ్రామ పంచాయతీకి అధికారం:సెక్షన్ – 122
- న్యూసెన్సును తొలగించుట వీలు కానీ సందర్భాలలో గ్రామ పంచాయతీ సదరు పరిశ్రమ...
  - ఇంధన వినియోగం నిషేధం
  - కర్మాగారం పని వేళల నిషేధం (రాత్రి 9.30 నుండి ఉదయం 5.30 వరకు)
  - ధ్వని నియంత్రణ

# లైసెన్సుల జారీ/ నిరాకరణ/ రద్దు - అప్పీలు

- పంచాయతీ కార్యదర్శి ఉత్తర్వులు
- సెక్షన్ – 128: అప్పీలు
  - మొదటి అప్పీలు అథారిటీ – గ్రామ పంచాయతీ
  - రెండవ అప్పీలు అథారిటీ – జిల్లా పంచాయతీ అధికారి (జి.ఓ.ఎం.ఎస్. నెం. 139, తేదీ: 18.04.2000

# సెల్ టవర్లు



# సెల్ టవర్ల ఏర్పాటు – ప్రాధమిక విధి విధానాలు

- జి.ఓ.ఎం.ఎస్.నెం. 334 తేదీ: 09.10.2012, జి.ఓ.ఎం.ఎస్.నెం. 75 తేదీ: 29.07.2015
- గ్రామ పంచాయతీకి దరఖాస్తు
- ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆమోదపు ఉత్తర్వులు
- అగ్ని ప్రమాదాల భద్రతకు, వెలుతురుకు ప్రత్యేక శ్రద్ధ.
- దరఖాస్తుదారుని వ్రాతపూర్వక అంగీకారం – భవనం, ప్రజా భద్రత, న్యాయపరమైన బాధ్యతలు
- నిరభ్యంతర ధృవపత్రం – భవన యజమాని మరియు ప్రక్క భవనాల యజమానులు

# సెల్ టవర్లు - లైసెన్సు జారీ నిబంధనలు

- టెలీకామ్ కంపెనీ దరఖాస్తు – గ్రామ పంచాయతీ – రెండు దశలలో పరిశీలన
- మొదటి దశ – ప్రాధమిక లైసెన్సు అంటే తాత్కాలిక అనుమతి
- టెలీకామ్ కంపెనీలు ప్రభుత్వ స్థలాలు, గ్రామ పంచాయతీ ఆస్తులను కానీ లీజుకు తీసుకోకుండా ఉపయోగించరాదు.
- స్థానిక నిబంధనలను పాటించిన కంపెనీలకు మాత్రమే తాత్కాలిక అనుమతి.
- గ్రామ పంచాయతీకి చెల్లించవలసిన దరఖాస్తు రుసుం రూ. 1000/-లు
- టవర్ ఏర్పాటు – అర్హత గల స్ట్రక్చురల్ ఇంజనీరుచే సర్టిఫికేట్

# కొనసాగింపు...

- గ్రామ పంచాయతీ - లైసెన్సు అనుమతి – 15 రోజులు
  - లేనిచో జిల్లా కలెక్టరుకు అప్పీలు – 15 రోజులు – అనుమతి/ నిరాకరణ
- లైసెన్సు రెన్యూవల్ - అర్హత గల స్ట్రక్చురల్ ఇంజనీరుచే సర్టిఫికేట్
- లైసెన్సు రెన్యూవల్ – గ్రామ పంచాయతీ – 30 రోజులలోపు అనుమతి
  - మొదటి అప్పీలు – గ్రామ పంచాయతీ కమిటీ
  - రెండవ అప్పీలు – కమీషనర్
  - మూడవ అప్పీలు – ప్రభుత్వం
- ప్రజలకు మరియు జంతువులకు హాని జరుగకుండా ఇన్సూరెన్స్ ప్రీమియం లేదా నష్ట పరిహారం – టెలీకామ్ కంపెనీ- గ్రామ పంచాయతీకి అండర్ టేకింగ్

# సెల్ టవర్లు - లైసెన్సు & ఇన్స్టాలేషన్ రుసుములు

| వ.సం. | విషయము | రుసుము |
|---|---|---|
| 1. | ఇన్స్టలేషన్ రుసుము<br>1.భూమిపై ఏర్పాటు చేయు టవర్<br>2. భవన పైకప్పు పై ఏర్పాటు చేయు టవర్ | <br>25,000<br>20,000 |
| 2. | లైసెన్సు రెన్యువల్ ఫీజు (భూమి పై మరియు<br>భవన పై కప్పు పైని టవర్‌లకు సం॥నకు | <br>2,000 |

గ్రామ పంచాయతీ విధించే ఇన్స్టాలేషన్ మరియు లైసెన్సు ఫీజులతో పాటు భూమి లేదా భవనపు అద్దె చెల్లించవలసి ఉంటుంది.

# సెల్ టవర్లు ఏర్పాటు చేయకూడని ప్రదేశాలు

- పురావస్తు భవనాలకు 100మీ. ల పరిధి లోపల
- 5మీ.ల కంటే తక్కువ వెడల్పు గల వీధులలో (భూమిపై నెలకొల్పు టవర్లు)
- భవనం కప్పుపై సెల్ టవర్ల దీర్ఘకాల వినియోగం నిషేధం
- గోడ మీద / స్తంభం మీద ఏర్పాటు చేయు టవర్లు – భూమి ఉపరితలం నుండి మరి యు ఫ్లై ఓవర్ల విషయంలో రోడ్డు ఉపరితలం నుండి 5మీ. ల ఎత్తు.
- జనావాసాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఆట మైదానాల దగ్గర ఏర్పాటు చేయరాదు.

# కోళ్ళ ఫారాలు - లైసెన్సులు



# కోళ్ళ ఫారాలు - లైసెన్సు జారీ నిబంధనలు

- సెక్షన్ – 125, జి.ఓ.ఎం.ఎస్.నెం. 748, తేదీ: 04.07.1978 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం. 332, తేదీ: 03.07.1985
- నోటిఫైడు గ్రామ పంచాయతీలు – మార్గదర్శకాలు:
  - షెడ్ నిర్మాణం: పొరుగువారికి కనీసం 20అడుగుల దూరం – మంచి వెలుతురు – అగ్ని ప్రమాదాలను నిరోధించే శక్తి కలిగిన పైకప్పు
  - కోళ్ళ సంఖ్య: నివాస ప్రాంతాలలో 100; గ్రామీణ ప్రయోజనాలకు ప్రత్యేకించిన ప్రాంతాలలో – 100 కు మించి
  - నిర్వహణా విధానం: ఇంటెన్సివ్ పద్ధతిలో డీప్ లిట్టర్ గ్రౌండ్ లేదా గూళ్లలో
  - ఇంటిపన్ను విధించరాదు.

# కోళ్ళ ఫారాలు – పరిశుభ్రత

- ఆవరణను పరిశుభ్రంగాను, ఆరోగ్యకరంగాను ఉంచాలి.
- ఆసుపత్రులు, మసీదులు, దేవాలయాలు, చర్చిల సమీపంలో కోళ్ళ ఫారాలు నెలకొల్ప రాదు.
- మరణించిన కోళ్ళను పూడ్చి పెట్టటానికి అవసరమైన గోతులను త్రవ్వి ఉంచాలి.
- వ్యక్తిగత వినియోగం కోసం – 25 నుండి 30 కోళ్ళు – లైసెన్సు అవసరం లేదు.



# ధన్యవాదాలు

వై. సమత, విస్తరణ శిక్షణా కేంద్రం, శ్రీకాళహస్తి, - 9491043869

జి. సత్యవాణి, - విస్తరణ శిక్షణా కేంద్రం, సామర్లకోట - 9505504256

కె. లలిత, విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల - 9494235394